చేగువేరా స్ఫూర్తితో ముందుకెళ్లాలి


నివాళులర్పిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ డిపోవద్ద ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం చేగువేరా 57వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెగువేరా పేరు వింటేనే నరనరాల్లో చైతన్యం, యుద్ధానికి సిద్ధమై వెన్నుముఖ నిటారుగా చెగువేరా అని హృదయం కలవరిస్తుందన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా నేటి యువత తీసుకోవాలన్నారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగజ్యోతి, ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, జిల్లా నాయకులు అరవింద్, సాయి, నర్సింహా, అవినాష్, శృతి తదితరులు పాల్గొన్నారు.


కాన్షీరాంకు ఘన నివాళి


కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నేతలు

మల్లాపూర్: కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఎస్పీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్ అన్నారు. బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం 18వ వర్ధంతిని నాచారంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్ హాజరై కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకురావడానికి కాన్షీరాం తన జీవితకాలం పోరాడారన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు ముస్త్యాల శివకృష్ణ, ఉపాధ్యక్షులు బందారం బాబు, ప్రధాన కార్యదర్శి మింద్రాల నర్సింగ్‌రావు, మహిళా కన్వీనర్ ఆయేషా బేగం అనీల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


ఊర పోచమ్మ ఆలయంలో..


శ్రీమాతా నిమిషాంబదేవి


ఈస్ట్ ఆనంద్‌బాగ్ జ్ఞానసరస్వతీదేవిగా..


సరస్వతీదేవిగా అంబా భవాని

సరస్వతీ.. నమస్తుభ్యం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు పలు దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం పలు ఆలయాల్లో అభిషేకాలు, సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతీ హోమం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాలు, మండపాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


అమ్మవారి పూజల్లో సంతోష్‌రెడ్డి తదితరులు


కాశీ విశ్వనాథాలయంలో..


ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


ఎండోమెంట్ కాలనీ మహంకాళి దేవాలయంలో..


ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో ఎంపీ ఈటల రాజేందర్


పీర్జాదిగూడ, సాయినగర్‌లో బీఆర్‌ఎస్ నేత వెంకట్‌రెడ్డి


ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్


ఓల్డ్ రామంతాపూర్ కుంకుమార్చనలో..

భగాయత్ సమస్యల పరిష్కారానికి కృషి


స్థానికులతో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్/ఉప్పల్: సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో భగాయత్ బస్తీల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు సులభమయ్యాయని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన భగాయత్ బస్తీలు, కాలనీలవాసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లానని సీఎం చొరవతో ఈ సమస్య పరిష్కరమైందన్నారు. భగాయత్ బస్తీలు, కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులతో పాటు పెద్దఎత్తున మౌలిక సౌకర్యాలు కూడా కల్పించాలని ప్రభుత్వం నుంచి సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా వచ్చాయన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. స్థానిక నేతలు రవీందర్, కృష్ణయ్య, సైదులు, మహేశ్వర్‌రెడ్డి, తిక్కరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడుప్పల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సమతాయాదవ్


నియామకపత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా సమతాయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. త్వరలో మహిళా కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి విశ్వంగుప్తా, మహిళలు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ



కుషాయిగూడ: కుషాయిగూడ బస్టాండ్ హనుమాన్ దిమ్మ వద్ద భారీ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటుపై కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానంలో గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. బుధవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భారీ హనుమాన్ విగ్రహం నిర్మాణానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. విగ్రహ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని నిర్ణయించారు. ఈనెల 12న దసరా రోజు హనుమాన్ దిమ్మ వద్ద పూజా కార్యక్రమాలతో పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాసుల సురేందర్‌గౌడ్, గణేష్, చల్లా ప్రభాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


వేంకటేశ్వర స్వామి

గౌతంనగర్: ఓల్డ్ మిర్జాలగూడలో శ్రీ ఆంజనేయ సేవా భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి హోమం, ఉత్సవ స్వామికి అభిషేకం, కుంకుమార్చన, తీర్థ ప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆంజనేయ సేవా భక్త బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్నం మహేందర్‌రెడ్డికి సత్కారం



హబ్సిగూడ: తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పట్నం మహేందర్‌రెడ్డిని బుధవారం హబ్సిగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రైల్వే గేట్ సమస్యను పరిష్కరించండి


గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ..

గౌతంనగర్: దశాబ్ద కాలంగా గౌతంనగర్ రైల్వేగేట్‌తో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. 10 నిమిషాలకోసారి గేట్ పడటంతో ఈ మార్గం గుండా వందలాది మంది వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో 108, ఫైర్ వంటి వాహనాలు సైతం గేటు పడటంతో గంటల తరబడి నిరీక్షించుకోవాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇటీవల పరిశీలించి వెళ్లినప్పటికీ ఇది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వేగేట్ వద్ద ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం



అల్వాల్: ఈఎస్‌ఐ, ఎన్‌ఐఎస్ సహకారంతో బుధవారం అల్వాల్ పంజాబ్ కమ్యూనిటీహాల్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంహెచ్‌ఓ రజిని హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 250 మంది కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శేఖర్, వెంకట్, డాక్టర్ గోపిక, డాక్టర్ జోష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన


ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో బుధవారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సుందరి రవిచంద్ర శిష్య బృందంచే నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, గణేషా పంచమహారత్న, శ్లోకాలు, రామదాసు కీర్తన, ఆత్మరామ, చక్కని తల్లికి, భో శంభో, మల్లరి తదితర అంశాలను కావ్య, అమూల్య, అద్విక, మిత్రాక్షి, సంజన, తనుశ్రీ, ప్రణవి, ఆరాధ్య, తాన్విశ్రీ, నిమిషిక, కామాక్షి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

ప్రభుత్వ కార్యాలయ ప్రహరీ కూల్చివేత..!

- బతుకమ్మ ఆడేందుకు స్థలం సరిపోవడంలేదని..
- చర్యలు తీసుకుంటామన్న అధికారులు


జేసీబీతో ప్రహరీని కూల్చివేస్తున్న దృశ్యం

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థకు అనుబంధంగా చెంగిచర్లలో ఉన్న పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రహరీ, గేట్‌ను బుధవారం తెల్లవారుజామున కూల్చి వేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు రోడ్డుపై బతుకమ్మ ఆడేందుకు స్థలం సరిపోవడంలేదని తొలగించారని సమాచారం. గేట్‌ను అదే కార్యాలయంలో ఓ పక్కన ఉంచారన్న సమాచారం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది కమిషనర్ రామలింగం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన కూల్చివేసిన ప్రాంతాన్ని గ్రీన్ పట్టతో కట్టించారు. ప్రస్తుతం చెంగిచర్ల ప్రాంతాన్ని చూసే బిల్ కలెక్టర్లు, శానిటరీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉపయోగించుకుంటున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రామలింగం మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న కొత్త గోపాల్‌గౌడ్ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అతడిపై జేసీబీ నిర్వాహకులపై మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ప్రహరీ, గేట్‌ను పునర్నిర్మించడంతో పాటు అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

ఉప్పల్: అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ పారిశ్రామికవాడ లక్ష్మీనారాయణ కాలనీలో నివాసం ఉండే చల్ల విజయ్‌కుమార్(38) గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. కాగా మద్యానికి బానిసైన అతడు మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. భార్య తలుపులను బలవంతంగా తెరిపించి చూసేసరికే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాచారం జలమండలి మేనేజర్‌గా సిరాజుద్దీన్

మల్లాపూర్: నాచారం జలమండలి మేనేజర్ (ఏఈ)గా మహ్మద్ సిరాజుద్దీన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ నాచారం సెక్షన్ బాధ్యతలను నిర్వహించారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నాచారం సెక్షన్ మేనేజర్‌గా సిరాజుద్దీన్ పనిచేయనున్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



ఉప్పల్: బిర్లా ఫౌండేషన్ నల్లూరి శ్రీనివాస్, జీహెచ్‌కే హరీష్ ఆధ్వర్యంలో ఉప్పల్ వెలుగుట్టలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు గొరిగే మల్లేష్, గణేష్‌నాయక్, కిషన్‌నాయక్, పెద్ద మల్లేష్, నర్సింగ్, కళ్యాణం గీతారాణి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం

మల్లాపూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ అశోక్‌నగర్‌లో బుధవారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిట్టు, రమణ, రాజు, సాయి, అర్జున్, ప్రదీప్, సాయి, దేవ, శ్రీకాంత్ చిట్టు తదితరులు పాల్గొన్నారు.




సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

సామూహిక అక్షరాభ్యాసం

మల్లాపూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాచారం వీఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారు సరస్వతీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వసతి పూజ సందర్భంగా ఎస్‌ఎస్‌ఎస్ యువసేన, మాజీ సైనికుడు యూత్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో 200ల మంది చిన్నారులకు సామూహిక అక్షరరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లా రాధాకృష్ణ, మామిడాల రాజారెడ్డి, లోకేందర్‌రెడ్డి, కృష్ణారావు, కృష్ణ, కిషోర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మధు, సాయి, గురు శివ, శ్రీధర్, సాయి ముదిరాజ్, శివముదిరాజ్, శ్నేహిత్, శ్రీకాంత్, రాజు, గణేష్, నరసింహ, సాత్విక తది తరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

- 53 అంశాలతో ఎజెండా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం
- సమావేశంలో మేయర్ అమర్‌సింగ్ స్పష్టీకరణ


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ అమర్‌సింగ్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అమర్‌సింగ్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కమిషనర్, వివిధ విభాగాల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించి, 53 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మేయర్ అమర్‌సింగ్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించాలని పేర్కొన్నారు.

- ప్రతి డివిజన్ పరిధిలోని పార్కుల నిర్వహణకు తగిన చర్యలను తీసుకుని అన్యాక్రాంతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
- దోమల నివారణకు ప్రతి రెండు డివిజన్లకు ఫాగింగ్ మేషిన్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు.
- చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగరంలోని ప్రధాన రహదారుల్లో చెత్తను శుభ్రపరిచేందుకు స్వీపింగ్ మిషన్లను కొనుగోలు చేయాలని చెప్పారు.
- కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధే లక్ష్యంగా పీర్జాదిగూడ కార్పొరేషన్‌ను ముందు వరుసలో నిలపాలని మేయర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మేయర్ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా బట్టలను అందజేశారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు


మచ్చబొల్లారం సిటిజన్ కాలనీలో..

అల్వాల్: జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద బుధవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళ కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాఅనిల్‌కిశోర్, అల్వాల్ సర్కిల్ మహిళా సిబ్బంది బతుకమ్మలతో ఆడిపాడారు. అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ శ్రీకాంతి, ఏఎంహెచ్‌వో రజిని, ఏసీపీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మచ్చ బొల్లారంలో..

బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని ఆధ్వర్యంలో బుధవారం మచ్చబొల్లారం నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో సిటిజన్ కాలనీలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, నాయకులు రాధా, వెంకటేష్, మల్లికార్జున్‌గౌడ్, రమణారెడ్డి, మల్లికార్జున్‌యాదవ్, సుజాత, రజనీకాంత్, శాస్త్రి, అనామిరెడ్డి, అజిత్‌సాయి, ప్రదీప్, రమేష్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ శాంతి